# ఓం శ్రీ సాయిరామ్
# ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.
# పోడ్కాస్ట్ 236
# ఆధ్యాత్మిక అహంకారం - రెండవ భాగం

***(ఈ అంశము మీద విషయాలను ప్రొఫెసర్ అనిల్ కుమార్ గారు రచించిన సాయి కాలేజీ అనే పుస్తకం నుండి పేజీలు 205 నుండి 210 వరకు గ్రహించబడినది)***

*********

ఈ విషయం మీద సారాంశమును Prof.Anil Kumar గారు రచించిన “Sai Chology” అనే పుస్తకము నుండి పేజీలు 210 నుండి 215 వరకు గ్రహించబడినది.

“నేను సమస్తానికి సంబంధించిన వాడను – నేను వేరు కాదు.” మనలోని ఈ నేను అనే అహంకారం మాయమయ్యే వరకు మనం భగవంతుని అనుభవించలేము. “నేను” అనేది పోతే కానీ, ఆ భగవంతుని చూడలేము. ఎప్పుడైతే ఈ అహంక్రిందకి దిగుతుందో, అప్పుడు నిశ్శబ్దం ప్రబలమౌతుంది. ఈ నిశ్చల స్థితిలో, దివ్యానుగ్రహముతో, మనం భగవంతుని తెలుసుకోగల్గుతాము. ఎప్పుడైతే అహం నశిస్తుందో, నిశ్శబ్దం యొక్క లోతులలో భగవంతుని స్వరం వినిపిస్తుంది. ఆ స్వరం నిలకడగా ఉంటుంది. అహం వలన మనం ఇతరులకు వేరని తలుస్తాము. అలా తలచడం మన మూర్ఖత్వం. ఎందుకంటే ఎవరికీ ఎవ్వరూ వేరు కాదు. మనం అందరం ఒక్కటే. ఎందువలన? మన అందరిలో ఉన్న రక్తం రచనా ఒక్కటే, “ఊపిరి ఒక్కటే, శరీర నిర్మాణ పద్ధతీ ఒక్కటే . అటువంటప్పుడు మనం వేరు ఎలా అమతాము? మనది పాంచభౌతిక శరీరం. వేదం అదే చెప్తుంది.

వేదములు శరీర నిర్మాణము గురించి విశదీకరించాయి. శరీరం మట్టితో నిండినది. నీరు నుంచి రక్తము వచ్చినది. అగ్ని నుంచి ఉష్ణోగ్రత వచ్చింది. అలాగా శరీరం పంచ తత్వములతో చేయబడినది. ఈ విధంగా మనమే అగ్ని, మనమే చెట్లము, పర్వతములము, పువ్వులము, రాళ్ళము, లోయలము, సముద్రములము, మనమందరము ఈ విధంగా ఒక్కటే. ఒకే తత్త్వము. అదియే ఏకత్వము!

నేను వేరు, నా సమూహం వేరు, నా ఉప సమూహము వేరు , నా కుటుంబము వేరు అని అనుకోవడం మన అజ్ఞానం యొక్క అధ్యాత్మిక శిఖరం. అది అహం యొక్క ఒక రోతయైన వ్యక్తీకరణ. “నేను మొత్తానికి చెందుతాను మరియు నేను మొత్తం దానికి చెందుతాను” అనే భావన మనం గుర్తుంచుకోవాలి.

ఒక వృత్తానికి ఒకటే కేంద్రం ఉంటుంది. ఒక పెద్ద వృత్తానికి గానీ, అంత కంటే పెద్ద వృత్తానికి గానీ ఒక్కటే కేంద్రం ఉంటుంది. మనం ఎన్ని వృత్తాలు గీసినా, వాటికి ఒక్కటే కేంద్రం ఉంటుంది. మనకి వేరే కేంద్రం ఉంటుందని అనుకోవడం ఒక దారి తప్పే ఆలోచన మరియు ఒక పెద్ద తప్పు మాత్రమే. ఈ విశ్వమునకూ, ఈ సమస్త సృష్టికీ కేంద్రం ఒకటే. పలు కేంద్రాలు కావు.

అందుచేత నేను అందరికన్నా వేరు అనే భావనా అహం యొక్క వక్రీకరించిన వ్యక్తీరణ మాత్రమే. మనం వేరు అనే భావం మనలో భయం, ఆతృత సృష్టిస్తుంది. నిజానికి ఈ వేరు అనే భావం చావు అంటే భయం తీసుకొస్తుంది.

సముద్రంలో ఎన్నో అలలు తరంగాలు ఉంటాయి. ఒక అల మరణిస్తుందా? లేదు, ఎందుకు? సముద్రం శాశ్వతమైనది. ఈ అలలన్నో సముద్రంలో భాగమే. ఈ అలలకు

మరణం లేదు. ఎందుకంటే అవే సముద్రం. ఆ చుక్కయే సముద్రం. అలయే సముద్రం. ఆ సముద్రానికి అంతం లేదు.

అలాగే వేరు అనుకునే వ్యక్తికి చావు ఉంటుంది. ఎవ్వడైతే తాను అనంతం అనీ, సముద్రం వలె విశాలమని తలుస్తాడో వాడికి చావు లేదు. అహం ఉన్న చోట చావు ఉంటుంది. ఎక్కడైతే అహం ఉండదో, అక్కడ చావు లేదు. అమరత్వం ఉంటుంది. అమరత్వం కావాలనుకుంటే, అహం ఉండకూడదు.

ఇక్కడ ఒక విలువైన గ్రహించదగినది ఏమిటి అంటే, అహం ఆధారపడడం, స్వాతంత్ర్యం అనే రెండు భావాలను ప్రోత్సాహిస్తుంది.

ఒకరు “నేను అతని మీద ఆధారపడి ఉన్నాను. నాకు అతను ఎంతో సహాయం చేస్తున్నాడు” అని అనవచ్చు. ఆధారపడటం అహం యొక్క ఒక ముందస్తు షరతు. ఇంకొకడు నేను సర్వ స్వతంత్రుణ్ణి అని అనవచ్చు. కానీ నిజంగా అంతేనా? మనం పైపులను సృష్టించలేదు. అయినా మనకు నీరు లభిస్తోంది. ఎవరో పెంచిన కూరగాయలను మనం కొంటున్నాము. అందుచేత మనం స్వతంత్రులము కాము. ఇది అహం యొక్క ఒక శాఖ.

అటువంటప్పుడు అహం లేకపోవడం అంటే ఏమిటి? పరస్పర ఆధారమే అహం లేకపోవడం. అది పరస్పర జీవనం . ఇది కలిసి జీవించడమే.

ఎవ్వరైన బాబా వారికి ధన్యవాదాలు చెప్తే, వారు ఇలా అంటారు. “నాకు ధన్యవాదాలు చెప్పవద్దు. నేను మూడో వ్యక్తిని గాను. మీకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు మీరే ధన్యవాదాలు చెప్పాలి. ధన్యవాదాలు చెప్పే ప్రశ్న లేదు. ఎందుకంటే ఇచ్చేవారు, పుచ్చుకునే వారు ఎవరూ లేరు. ఇచ్చేవాడూ, పుచ్చుకునేవాడూ పరస్పరంగా ఆధారపడి ఉన్నారు. పుచ్చుకునే వాడే లేనప్పుడు, నీవు ఎవరికి ఇస్తావు?అందుచేత పరస్పర ఆధారము, కలిసి మెలిసి జీవించడామూ అహం లేనిది. ఇది నిరంతరమూ మనం గుర్తించుకోవాలి.

ఒకప్పుడు శ్రీ అనిల్ కుమార్ గారు ఒకరిని పాట పాడిన తరువాత అభినందించారు. అప్పుడాయన తనని అభినవించవద్దని, అనవసరంగా తన అహం పెరుగుతుందనీ చెప్పారు. ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, “అహం అంటే ఏమిటి? అది ఎక్కడ నివసిస్తుంది?” అహం కేవలం మన కల్పన మాత్రమే. అది ఒక కట్టుకథ. అయినా మనం దానిని వదలలేము. మనం ఏదైనా కాగితములు పట్టుకుని ఉంటే వాటిని పడవేయవచ్చు. కానీ ఏమీ లేని దానిని ఎలా పడి వేయడం? అందుచేత అహం ఒక కల్పన అయినప్పుడు, దానిని ఎలా వదలి వేయగలం? మనం దీనిని అర్థం చేసుకోవాలి.

ఒక్కసారి అర్థం చేసుకుంటే, అహం లేనిది మరియు అవాస్తవం అని తెలుస్తుంది. మళ్ళీ నొక్కి చెప్పాలంటే, అహం మన మానసిక సృష్టి. మనం నిరంతరం ఈ వైఖరిని పెంపొందించుకోవాలి. ఏ వ్యక్తియైనా తాను చాలా అణకువ గా ఉంటానని చెప్తాడో, అది అహం యొక్క అత్యున్నత వ్యక్తీకరణ. వినయం తప్పకుండా అహంభావ హీనం కాదు.

మనం ఏదైనా ఖండిస్తే, మళ్ళీ ఇంకొకటి వస్తుంది. ఇందులో దురహంకారం మరియు గర్వం ఉంది. వినయం యొక్క గర్వం కూడ ఇందులో చోటు చేసుకుంటుంది. అందుచేత మనం పరీక్షించుకోవాలి. మరియు మనలో అహం లేదని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. కాలక్రమేణా మనం దానిని వృద్ధి చేసుకున్నాము. ఏదో విధంగా అది కనపడుతుంది.

అటువంటి స్థితిలో మనం ఏమి చెయ్యాలి? మనం అర్థం చేసుకుని, చివరిగా సరిగా అర్పణ కావాలి. “భగవాన్, మీ పాద పద్మముల వద్ద ఆర్పణ చేసుకుంటున్నాను. మీరు మాత్రమే నన్ను రక్షించగలరు” అప్పుడు అహం ఏమి ఉండదు.

మన జీవితాలలో మనం ముఖ్యులము కావచ్చు, కానీ స్వామి ముందర మనలో ఏ మాత్రమూ అహం ఉండదు, ఎందుకంటే మనం లొంగిపోయాము. భగవాన్ ముందు మనలో అహంకారము ఉండదు. అందుచేత మనం దివ్యానుభూతిలో ఉంటాము.

బాబా వారిని ఛూసినప్పుడు మనం ఎంతో ఆనందంగా ఉంటాము. కానీ బయట వారు ఆనందంగా ఎందుకు ఉండరు ? ఎందుకంటే వారి ముందు మనలో అహం ఉండదు. అందుకని ఆనందంగా ఉంటాము. ఆయనకు దూరంగా ఉన్నప్పుడూ , మన అహం రాజ్య మేలుతుంది. అందుచేత దివ్యానుభూతి ఉండదు. అందుచేత అర్పణ అనేది ఈ లేని అహం నుంచి మనలను విముక్తి చేస్తుంది.

అహం అల్లర్లకు కారణము అవుతుంది. ఇది వైరాగ్యపరముగా నిరూపించబడినది. నిరంతర ఆతృత కేన్సర్ కు కారణం. అధికమైన అహం చాలా వ్యాధులకు కారణము.

మనస్సు చాలా అస్వస్థతగా ఉండుట చేత శరీరం కూడా అనారోగ్యం అవుతుంది. మనస్సు వలన శరీరం కూడా వేదన అనుభవిస్తుంది. మనస్సు పరిపూర్ణంగా ఉన్నప్పుడు అనారోగ్యం అనేది ఉండదు. అందుచేత ఆరోగ్యంగా ఉండాలంటే అహం ఉండకూడదు.

అహం అంటే గర్వం లేదా దురహంకారం అని మనం అనుకుంటాము. అయినా ప్రాపంచిక కోణం నుంచి, లేదా అధ్యాత్మిక ధృక్పథం నుంచి, అహం అనేక పద్ధతులలో తనను తాను ప్రదర్శించగలదు. ఈ రెండు విధాలుగా, అది మన పతనానికి కారణం అవుతుంది.

అహం మన జీవితం లో మన దారిలో వచ్చే అతి పెద్ద అడ్డంకి. అది భగవంతుని నుంచి మనలను దూరంగా తీసుకుని పోయే బద్ధ శత్రువు. ఇప్పటి నుంచీ అహం లేకుండా చేయమని స్వామిని ప్రార్థిద్దాము.

అహం మీద చాలా ముఖ్యమైన విషయాన్ని Prof. Anil Kumar గారు ఇంతటితో సమాప్తం చేస్తున్నారు. మీ కాలాన్ని ఇది వినటానికి మీ కాలాన్ని సద్వినియోగించినందుకు మీ అందరికీ ధన్యవాదములు.

JAI SRI SAI RAM .